

తెహెలా 1

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 291 గురువారం 26 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-



విశ్వసుందరిగా ప్యూర్టోరికో భామ.. జెన్నిఫర్ బారెటోకు కిరీటం!

ప్యూర్టో రికోకు చెందిన 27 ఏళ్ల జెన్నిఫర్ బారెటో మిస్ యూనివర్స్ 2026 కిరీటాన్ని గెలుచుకున్నారు. ఏడేళ్ల కుమార్తెకు తల్లిగా ఈ అంతర్జాతీయ అందాల పోటీలో విజేతగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఎఆమె విద్యార్హతలు, ఉద్యోగం, వ్యక్తిగత జీవితం గురించి పూర్తివివరాలు..

వివరాలు 2లో..

ఆస్ట్రేలియా ఎన్నికల బరిలో హైదరాబాద్ మహిళ లక్ష్మి



- హైదరాబాద్‌లో పాఠశాల విద్య పూర్తి.. ఢిల్లీలో ఎంబీబీఎస్ చదివిన లక్ష్మి లంకల
- కర్ణాటకకు చెందిన మల్లేశ్‌తో వివాహం
- సిడెన్‌హామ్ స్థానం నుంచి 'ది రిపబ్లికన్' పార్టీ అభ్యర్థిగా



పౌల్ట్రీ పరిశ్రమకు ప్రాధాన్యత రంగం హోదా.. కొత్త పాలసీలు తెస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

నగరంలోని హెచ్ఐసీసీలో నిర్వహించిన పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో--2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఈశ్వర్ కుమార్, రాజ్ కుమార్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు మాల్ రెడ్డి రాంరెడ్డి, శివసేనారెడ్డి, పౌల్ట్రీ ఇండియా ప్రెసిడెంట్ ఉదయ్ సింగ్ బయాస్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు 2లో..

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలాన్ని రద్దు చేయాలి : కేటీఆర్ డిమాండ్

- కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తున్న నేతల అరెస్ట్‌పై కేటీఆర్ మండిపాటు
- ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని పోలీసులతో అణచివేయడం సరికాదని వ్యాఖ్య
- ట్రక్ పార్క్ భూమి వేలాది మందికి జీవనోపాధి అన్న కేటీఆర్



మోడల్ ఏఐ పోలీస్ స్టేషన్‌గా పంజాగుట్ట పీఎస్.. సమస్య నోటితో చెబితే ఫిర్యాదు కాపీ రెడీ!



- పోలీసింగ్‌లో సరికొత్త విప్లవం.. అందుబాటులోకి ఏఐ ఆధారిత ఫిర్యాదుల వ్యవస్థ
- పంజాగుట్ట పీఎస్‌ను సందర్శించిన డీజీపీ సీవీ ఆనంద్, సీపీ మహేశ్ భగవత్
- టెక్నాలజీతో పోలీస్ సేవలు మరింత వేగవంతమవుతాయన్న సీవీ ఆనంద్

తప్పు చేస్తే సొంత అధికారిపైనా చర్యలు తీసుకుంటాం: తెలంగాణ ఏసీబీ

తెలంగాణ ఏసీబీ అధికారిపై మాజీ విద్యుత్ ఏడీఈ అంబేద్కర్ చేసిన ఆరోపణలపై ఏసీబీ ఉన్నతాధికారులు స్పందించారు. ఏసీబీలో అవినీతికి జీరో టాలరెన్స్ అని స్పష్టం చేశారు.

స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్ విలీనంపై ఏకపక్ష నిర్ణయాలు వద్దు: కవిత

వివరాలు 2లో..

స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్ విలీనంపై ఏకపక్ష నిర్ణయాలు వద్దు: కవిత

- విద్యారంగంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని ప్రభుత్వానికి సూచించిన కవిత

- స్టేక్‌హోల్డర్లతో సమగ్ర చర్చలు జరిపిన తర్వాతే ముందడుగు వేయాలని డిమాండ్

- కొత్త విధానంతో తల్లిదండ్రులపై మరింత ఫీజుల భారం పడుతుందని ఆందోళన

ఇంటర్మీడియట్ బోర్డును ఏకపక్షంగా స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. విద్యారంగానికి సంబంధించిన కీలక అంశాలపై నిర్ణయం తీసుకునే ముందు తల్లిదండ్రులు, జూనియర్ కాలేజీలు, పాఠశాల యాజమాన్యాలు, విద్యావేత్తలతో సమగ్ర చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసిన తర్వాతే ప్రభుత్వం ఎలాంటి అడుగైనా వేయాలన్నారు.

ఇంటర్మీడియట్ బోర్డును స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేసే ప్రతిపాదనను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. అలాగే, విద్యారంగానికి సంబంధించిన ఇలాంటి కీలక నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రక్రియపై స్పష్టత కొరవడిందని చెబుతూ... "స్కూల్ విద్యలో ఇంటర్‌ను విలీనం చేస్తారా? లేక ఇంటర్ విద్యలో పాఠశాల విద్యను కలుపుతారా? అన్న దానిపై స్పష్టత ఇవ్వాలని అన్నారు.

9, 10, 11, 12 తరగతుల విధానం వస్తే తల్లిదండ్రులపై మరింత భారం పడుతుందని చెప్పారు. ఇప్పటికే ఇంటర్ విద్య కోసం రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు ఖర్చు చేస్తున్న తల్లిదండ్రులపై మరింత ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు, నిధుల విడుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఆమె తప్పుబట్టారు. కేంద్రం నుంచి కరవు సహాయం తీసుకురావడంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని విమర్శించారు. కరవు ప్రభావిత మండలాలపై ప్రభుత్వం మరోసారి సర్వే నిర్వహించాలని, రైతులకు పంటల ధరలపై పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కిషన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభం.. పాల్గొన్న సినీ నటుడు వెంకటేశ్

- అంబర్‌పేట నుంచి ముషీరాబాద్‌కు కిషన్ రెడ్డి డ్రగ్స్ వ్యతిరేక పాదయాత్ర

- డ్రగ్స్ రహిత భారత్ కోసం హైదరాబాద్‌లో చైతన్య యాత్ర.. వెంకటేశ్ సంఘీభావం

- మూడు రోజుల పాటు 30 కిలోమీటర్లు.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా భారీ వాకథాన్

హైదరాబాద్‌లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' మూడు రోజుల అవగాహన పాదయాత్ర కాసేపటి క్రితం ఘనంగా ప్రారంభమైంది. అంబర్‌పేట మహంకాళి ఆలయ మైదానం నుంచి మొదలైన ఈ చైతన్య యాత్రలో ప్రముఖ సినీ నటుడు దగ్గుబాటి వెంకటేశ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహా పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

తొలిరోజు ఈ పాదయాత్ర అంబర్‌పేట టీ జంక్షన్, తిలక్‌నగర్, ఫీవర్ హాస్పిటల్, విద్యానగర్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్, సీతాఫల్‌మండి, చిలకలగూడ, పద్మారావునగర్, గాంధీ ఆస్పత్రి మీదుగా ముషీరాబాద్‌లోని కాశిష్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగనుంది. పాదయాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల ఏ తండ్రీ తన కొడుకు భవిష్యత్తు నాశనమవడం చూడకూడదని, యువత భవిష్యత్తును కాపాడటం మనందరి ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేశారు.

మత్తు పదార్థాల వినియోగం యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సినీ నటుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు.

2029 నాటికి దేశాన్ని సంపూర్ణ డ్రగ్స్ రహిత భారత్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈరోజు నుంచి 27వ తేదీ వరకు మొత్తం 30 కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర శుక్రవారం జూబ్లీహిల్స్‌లో ముగియనుంది.



పౌల్ట్రీ పరిశ్రమకు ప్రాధాన్యత రంగం హోదా.. కొత్త పాలసీలు తెస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ 5 కోట్ల 30 లక్షల గుడ్లను ఉత్పత్తి చేస్తూ విద్యార్థులు, యువతకు పౌష్టికాహారం అందించడంలో పౌల్ట్రీ వ్యాపారులు కీలక భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. పౌల్ట్రీ పరిశ్రమ స్థాపనకు ఎదురవుతున్న సమస్యలను పరిశ్రమ ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని, సంక్షోభ సమయాల్లో ప్రభుత్వం అండగా ఉండాలని కోరుతూ పలు ప్రతిపాదనలు అందించారని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పౌల్ట్రీ యూనిట్ల నిర్మాణానికి సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసేలా అవసరమైన మార్పులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

పౌల్ట్రీ పరిశ్రమ కేవలం కోళ్లు, గుడ్ల ఉత్పత్తికే పరిమితం కాదని, రైతులు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో రెండేళ్లకు సరిపడా సన్నబియ్యం నిల్వలు ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు. అయితే.. పౌల్ట్రీ పరిశ్రమకు అవసరమైన మొక్కజొన్న కొరత అంశం తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రులను ఆదేశించారు. పౌల్ట్రీ రంగాన్ని కూడా ప్రాధాన్యత రంగంగా గుర్తించి, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక విధానాలు రూపొందిస్తామని స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు.

విశ్వసుందరిగా ఫ్యూర్టోరికో భామ.. జెన్నిఫర్ బారెటోకు కిరీటం!

75వ మిస్ యూనివర్స్ పోటీలు ముగిశాయి. ఫ్యూర్టోరికోకు చెందిన జెన్నిఫర్ బారెటో విశ్వసుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు. గత ఏడాది విజేత, మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్.. జెన్నిఫర్‌కు కిరీటాన్ని అలంకరించారు. ఫ్యూర్టోరికో రాజధాని శాన్‌జువాన్‌లో జరిగిన ఈ పోటీల్లో 116 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొన్నారు. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన మెలిస్సా నునెజ్ మొదటి రన్నరప్‌గా, వెనిజులాకు చెందిన క్లారా వేగాస్ రెండో రన్నరప్‌గా నిలిచారు. భారత్ తరఫున బరిలోకి దిగిన కేరళకు చెందిన 19 ఏళ్ల కాజియా లిజ్ మెజో టాప్-30లో చోటు దక్కించుకున్నారు. అయితే, టాప్-12లోకి చేరలేకపోయారు.

నాయకుల నుంచి ప్రపంచం ఏం కోరుకుంటోంది?..

ఫైనల్ రౌండ్‌లో ఐదుగురు పోటీదారులకు 'ప్రస్తుతం ప్రపంచానికి నాయకుల నుంచి ఏం కావాలి?' అనే ప్రశ్న ఎదురైంది. దీనికి జెన్నిఫర్ సమాధానమిస్తూ.. వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు ఇతరుల పట్ల సానుభూతి కలిగిన నాయకులు ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు. ఇతరులను విమర్శించే బదులు వారి పరిస్థితులను అర్థం చేసుకోవాలని, తమ విలువలకు కట్టుబడి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆమె సమాధానం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది.

చదువులోనూ ముందంజ.. సేవా కార్యక్రమాల్లోనూ చురుకు..

జెన్నిఫర్ బారెటో వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తిపరంగానూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 27 ఏళ్ల ఆమెకు వివాహమైంది. పెనెలోప్ అనే ఏడేళ్ల కుమార్తె ఉంది. సైకాలజీ, క్లినికల్ సోషల్ వర్క్‌లో రెండు మాస్టర్స్ డిగ్రీలు పూర్తిచేశారు. ప్రస్తుతం అమెరికా రక్షణ శాఖలోని ఆర్మీ విభాగంలో ప్రివెన్షన్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. హానికరమైన అలవాట్లకు దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అవసరమైన కార్యక్రమాలను రూపొందించడం ఆమె విధుల్లో

భాగం. మరోవైపు పుస్తకాలు చదవడం, వాలీబాల్ ఆడటం ఆమెకు ఇష్టమైన వ్యాపకాలు. ఫ్యూర్టోరికోలో పలు సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారు. ముఖ్యంగా చిన్నారుల డయాబెటిస్ అసోసియేషన్‌తో కలిసి మధుమేహంతో బాధపడుతున్న పిల్లలు, వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ.. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

ఆస్ట్రేలియా ఎన్నికల బరిలో హైదరాబాద్ మహిళ లక్ష్మి

ఆస్ట్రేలియా రాజకీయాల్లో తెలుగు మూలాలున్న మహిళ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన లక్ష్మి లంకల ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. స్థానిక సిడెన్‌హామ్ (ఎన్నవఅష్ట్రుఎ) నియోజకవర్గం నుంచి ఆమె 'ది రిపబ్లికన్' పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. విక్టోరియా రాష్ట్ర ఎన్నికలు నవంబర్ 28న జరగనున్నాయి. సిడెన్‌హామ్ అసెంబ్లీ స్థానానికి మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, బ్యాలెట్ పేపర్‌పై లక్ష్మి పేరు మూడో స్థానంలో ఉంది.

హైదరాబాద్‌తో అనుబంధం..

లక్ష్మి లంకల విద్యాభ్యాసం హైదరాబాద్‌లోనే ప్రారంభమైంది. నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ స్కూల్, కళాశాలలో ఆమె చదువుకున్నారు. అనంతరం ఢిల్లీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి వైద్యురాలిగా అర్హత సాధించారు.

కర్ణాటకకు చెందిన మల్లేశ్‌ను వివాహం చేసుకున్న లక్ష్మి, ప్రస్తుతం ఆయనతో కలిసి ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. లక్ష్మి తల్లి ఎల్.కె. జయమ్మతో పాటు కుటుంబ సభ్యులు ప్రస్తుతం హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఉంటున్నారు. నగరానికి చెందిన మహిళ ఆస్ట్రేలియా వంటి దేశంలో చట్టసభ ఎన్నికల్లో పోటీ పడుతుండటంపై స్థానికులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రచారంలో ప్రధానాంశాలు..సిడెన్‌హామ్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి కోసం లక్ష్మి ప్రధానంగా నాలుగు అంశాలను తన ఎన్నికల ఎజెండాగా ఎంచుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు.

ప్రజా భద్రత: పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడం.

రవాణా వ్యవస్థ: మెరుగైన రహదారులు, ప్రమాద రహిత కూడళ్ల నిర్మాణం, నమ్మకమైన ప్రజా రవాణా వ్యవస్థ మరియు మెరుగైన కనెక్టివిటీ కల్పించడం.

విద్యారంగం: పాఠశాలల్లో అత్యాధునిక మౌలిక వసతులు, అదనపు విద్యా వనరుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం.

వైద్యారోగ్యం:

స్థానికంగా ఆసుపత్రులు, జీపీలు (జనరల్ ప్రాక్టీషనర్లు), అత్యవసర వైద్య సేవలు ప్రజలకు త్వరితగతిన, సులభంగా అందుబాటులో ఉండేలా చూడటం.

సిడెన్‌హామ్ నియోజకవర్గ ప్రజలనుద్దేశించి లక్ష్మి మాట్లాడుతూ.. స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో విని, కమ్యూనిటీ గళాన్ని అసెంబ్లీలో బలంగా వినిపించేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.

ఈ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు నిరంతరం శ్రమిస్తానని, ఓటర్లు తనను ఆదరించి గెలిపించాలని ఆమె కోరారు. స్థానిక ఓటర్లను నేరుగా కలుస్తూ ఆమె ముమ్మరంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

మోడల్ ఏఐ పోలీస్ స్టేషన్‌గా పంజాగుట్ట పీఎస్.. సమస్య నోటితో చెబితే ఫిర్యాదు కాపీ రెడీ!

టెక్నాలజీ సాయంతో పోలీస్ సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే దిశగా తెలంగాణ పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను 'మోడల్ ఏఐ పోలీస్ స్టేషన్'గా ఎంపిక చేసింది. ఈ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వ్యవస్థల పనితీరును రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన వెంట అడిషనల్ డీజీపీ అకున్ సబర్వాల్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ ఉన్నారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పోలీస్ సేవల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా తొలిసారిగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏఐ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.

ఇకపై బాధితులు పోలీస్ అధికారుల కోసం గంటల తరబడి స్టేషన్‌లో ఎదురుచూడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఫిర్యాదుదారులు ఏఐ యంత్రం ముందు నిలబడి తమ సమస్యను నోటితో వివరిస్తే చాలని, ఆ యంత్రమే బాధితులు చెప్పిన వివరాలతో ఫిర్యాదు కాపీని స్వయంగా రూపొందిస్తుందని వివరించారు.

ఆ తర్వాత ఆటోమేటిక్‌గా సంబంధిత పోలీస్ అధికారులకు ఆ ఫిర్యాదు చేరుతుందని డీజీపీ తెలిపారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు పోలీస్ సేవలను సత్వరమే చేరవేయవచ్చని, బాధితుల నుంచి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ సరికొత్త విధానం ఎంతగానో దోహదపడుతుందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

తప్పు చేస్తే సొంత అధికారిపైనా చర్యలు తీసుకుంటాం: తెలంగాణ ఏసీబీ

తెలంగాణ ఏసీబీ అధికారిపై మాజీ విద్యుత్ ఏడీఈ అంబేద్కర్ చేసిన ఆరోపణలపై ఏసీబీ ఉన్నతాధికారులు స్పందించారు. ఏసీబీలో అవినీతికి జీరో టాలరెన్స్ అని స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, సొంత శాఖ అధికారులైనా తప్పు చేసినట్లు నిరూపితమైతే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దర్యాప్తు అధికారిపై మాజీ ఏడీఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి శాఖాపరమైన విచారణ జరుపుతామని ఏసీబీ ఉన్నతాధికారులు వెల్లడించారు.ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత అధికారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ఈ ఫిర్యాదుకు సంబంధించి వివరణ ఇచ్చేందుకు ఫిర్యాదుదారుడికి ఇప్పటికే మూడుసార్లు విచారణకు హాజరుకావాలని అధికారులు పిలిచినట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి. అయితే ఆయన ఒక్కసారి కూడా విచారణకు హాజరుకాలేదని పేర్కొన్నాయి.

సంపాదకీయం

పల్నాడు నీటి పథకంపై రాజకీయమా!



మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీపై కృష్ణా జల వివాదాల రెండో ట్రిబ్యునల్ (బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్) ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది. పర్యవసానంగా 1976 నుంచి అమలులో ఉన్న కృష్ణా జల వివాదాల మొదటి ట్రిబ్యునల్ తీర్పే అమలులో ఉన్నది. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణా, గోదావరి జలాలపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తాయి. కృష్ణా జలాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ చేస్తున్నది. కొన్ని వివాదాలపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది. 1956 అంతర్రాష్ట్ర నదీ జల వివాద చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ తీర్పులు, సుప్రీంకోర్టు తీర్పులు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2013, రెండు రాష్ట్రాలకు శిరోధార్యం. ఈ పూర్వరంగంలో తాజాగా తెరపైకి వచ్చిన తాగునీటి పథకంపై వివాదాన్ని పరిశీలిద్దాం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 2019లో ప్రారంభించింది. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో వ్యయాన్ని భరించాలి. తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచే 'మిషన్ భగీరథ' పేరుతో తాగునీటి పథకాన్ని అమలుచేస్తూ ముందంజలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉన్నది. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర వాటా నిధులను మంజూరు చేయకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నిధులు సద్వినియోగం కాలేదు. 'జల్ జీవన్ మిషన్'ను ఆంధ్రప్రదేశ్‌లో అమంజీవి జలధార పథకం పేరుతో అనుసంధానం చేసి అమలు చేయడానికి, 'ఆంధ్రప్రదేశ్ జల్ జీవన్ వాటర్ సప్లై కార్పొరేషన్'ను ఏర్పాటు చేశారు. రూ.30,156కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించి, అమలు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ పథకాన్ని 2026 అక్టోబరులో ప్రొద్దుటూరులో లాంఛనంగా ప్రారంభించారు. రూ.10,000కోట్ల మేరకు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్పొరేషన్‌కు అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ల నుంచి రూ.2,500 కోట్లు కేటాయిస్తామని వెల్లడించింది.'అమరజీవి జలధార' పథకంలో భాగంగా పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు శాశ్వత తాగునీరు అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పథకం పల్నాడు వాటర్ గ్రిడ్. దీని అంచనా వ్యయం రూ.1,200కోట్లు. దీనికి, మొదటి దశలో 0.57 టీఎంసీ, తర్వాత ఏడాదికి 1.86 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్ జలాశయం నుంచి వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు సమకూరుస్తున్నాయి. కేంద్ర జలశక్తి సహాయ మంత్రి 2025 మార్చి 17న రాజ్యసభలో చేసిన ప్రకటనలో ఈ పథకం గురించి ప్రస్తావించారు. 2027 నాటికి ఈ పనులను పూర్తి చేయాలన్న లక్ష్యంతో రూ.100 కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేశారని చెబుతున్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో 510 అడుగుల నీటి మట్టం నుంచి నీటిని తరలించడానికి వీలుగా మౌలిక సదుపాయాల నిర్మాణ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. ఈ పనులు రహస్యంగా ఏమీ జరగడం లేదు. అయినా ఈ తాగునీటి పథకాన్ని తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ రాజకీయ అస్త్రంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎక్కుపెట్టింది. ఆ పార్టీ వాదనలన్నీ 'బోడిగుండుకూ మోకాలికీ ముడి' లాంటి సామెతలను గుర్తుచేస్తున్నాయి. నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'పల్నాడు వాటర్ గ్రిడ్' పథకం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఈ సమస్య రావణ కాష్ఠంలా కాలుతూనే ఉండటానికి అన్నట్టు రాజకీయ స్వార్థపరులు నిత్యం ఆజ్యం పోస్తూనే ఉన్నారు. వాళ్లు అమలులో ఉన్న ట్రిబ్యునల్ తీర్పును గానీ, 2013 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని గానీ ఖాతరు చేయటం లేదు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం, సాగర్ కుడి కాలువ కింద 11.17 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటికి, తాగునీటికి 132 టీఎంసీల కేటాయింపు ఉన్నది. అందులో తాగునీటికి 2.55 టీఎంసీలు. ఆ నీటిని కుడి కాలువ పరిధిలోని పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఉన్న చెరువులను నింపి తాగునీరు సరఫరా చేయాలి. ట్రిబ్యునల్ కేటాయించిన ఆ నీటి నుంచే 1.86 టీఎంసీలు పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా అందించడానికి ప్రభుత్వం పూనుకున్నది. బచావత్ ట్రిబ్యునల్ ఎడమ కాలువకు 132 టీఎంసీ కేటాయించింది. అందులో 106.2 టీఎంసీలు తెలంగాణకు, 32.25 టీఎంసీలు ఆంధ్రకు కేటాయించింది. ఆవిరి నష్టాలకు 17 టీఎంసీలు. మొత్తం 281 టీఎంసీలను ట్రిబ్యునల్ కేటాయించింది.

ఇంజనీరింగ్ రంగాలకు భారత రాజ్యాంగం అత్యుత్తమ మార్గదర్శి

-(26 నవంబర్ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా)

ప్రతి ఏటా నవంబర్ 26న భారతదేశం 'సంవిధాన్ దివస్' (రాజ్యాంగ దినోత్సవం) జరుపుకుంటుంది. 1949లో ఇదే రోజున మన రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న చారిత్రక సందర్భాన్ని ఇది గుర్తుచేస్తుంది. సాధారణంగా న్యాయస్థానాలు, పార్లమెంటు, పాఠశాలల్లో రాజ్యాంగ పీఠికను చదవడంతో ఈ వేడుకలు ముగుస్తుంటాయి. కానీ, చట్టాలు, రాజకీయాలతో తమకు నేరుగా సంబంధం లేదని భావించే ఇంజనీరింగ్ రంగానికి---అది భూమిపై నిర్మించే వంతెన లైనా, సాఫ్ట్‌వేర్ కోడ్ అయినా, లేదా ఆకాశాన్ని తాకే ఏరోనాటికల్ మరియు ఏరోస్పేస్ సాంకేతికత అయినా---ఈ రోజు ఎంతో కీలకమైనది.

?పైకి చూడటానికి రాజ్యాంగ చట్టం, ఇంజనీరింగ్ వేర్వేరు ప్రపంచాలుగా కనిపిస్తాయి. ఒకటి హక్కులు, పరిపాలన, న్యాయశాస్త్రంతో ముడిపడి ఉంటే; మరొకటి థర్మోడైనమిక్స్, ఏరోడైనమిక్స్, అల్గారిథమ్స్, కట్టడాల నిర్మాణంతో సంబంధం కలిగి ఉంటుంది. కానీ, ఈ రెండింటి మూలసూత్రం ఒక్కటే---అదే 'సిస్టమ్స్ ఆర్కిటెక్చర్' (వ్యవస్థల నిర్మాణం). ఒక ఏరోనాటికల్ ఇంజనీర్ అత్యంత క్లిష్టమైన వాతావరణ ఒత్తిడులను తట్టుకుని సురక్షితంగా ప్రయాణించే విమానాన్ని రూపొందించినట్లే, లేదా సివిల్ ఇంజనీర్ దృఢమైన వారధిని నిర్మించినట్లే; డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ పరిషత్ కలిసి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఈ మహా దేశాన్ని నడిపించడానికి, సామాజిక ఒడిదుడుకులను తట్టుకోవడానికి ఒక సజీవ వ్యవస్థను నిర్మించారు.

గ్రామీణ డిజిటల్ మౌలిక సదుపాయాల నుండి స్వదేశీ విమానయాన, అంతరిక్ష పరిశోధనలు మరియు కృత్రిమ మేధస్సు (AI) వరకు ఆధునిక భారతావనిని నిర్మిస్తున్న నేటి ఇంజనీర్లకు రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం కేవలం పౌర బాధ్యత మాత్రమే కాదు, అది ఒక అత్యవసరమైన వృత్తిధర్మం.

-ఆవిష్కరణలకు నైతిక రక్షణ కవచం మరియు ప్రాణ రక్షణ

ఒక యంత్రాన్ని లేదా వ్యవస్థను ఎలా నిర్మించాలో ఇంజనీరింగ్ చెబుతుంది; కానీ దాన్ని ఎందుకు, ఎవరి భద్రత కోసం నిర్మించాలో రాజ్యాంగం నిర్దేశిస్తుంది. రాజ్యాంగబద్ధమైన దిశానిర్దేశం లేకపోతే, సాంకేతిక పురోగతి సమాజంలోని అసమానతలను పెంచే లేదా మానవ ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదం ఉంది.

ఆర్టికల్ 21 ప్రతి పౌరుడికి 'జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ'ను ప్రసాదిస్తోంది. ఏరోనాటికల్ ఇంజనీర్లకు ఈ అధికరణం అత్యంత కీలకమైనది. వేలాది మంది ప్రయాణికులను ఆకాశంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే విమానాల రూపకల్పన, నిర్వహణలో ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా అది ఆర్టికల్ 21 కింద ఉన్న జీవించే హక్కుకు భంగం కలిగిస్తుంది. అలాగే, డ్రోన్ సాంకేతికత మరియు వైమానిక నిఘా వ్యవస్థలను రూపొందించేటప్పుడు పౌరుల 'గోప్యత హక్కు' (Right to Privacy) కు భంగం కలగకుండా జాగ్రత్త వహించాలి. మరోవైపు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ లేదా అల్గారిథమ్‌లను రూపొందించినప్పుడు, ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు) ప్రకారం ఎలాంటి పక్షపాతం లేని సాంకేతికతను అందించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత.

-సుస్థిర అభివృద్ధి మరియు పర్యావరణ బాధ్యత

ఏరోనాటికల్, మెకానికల్, సివిల్ మరియు కెమికల్ ఇంజనీర్లు భూమి మరియు ఆకాశ వాతావరణంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతారు. ఈ క్రమంలో వారు ఆర్టికల్ 48A మరియు ఆర్టికల్ 51A(g) నిర్దేశించే పర్యావరణం, అడవుల పరిరక్షణ బాధ్యతల కింద పనిచేస్తారు.

నేడు ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు కర్బన ఉద్గారాలు (Carbon Emissions) మరియు శబ్ద కాలుష్యం. తక్కువ ఇంధనంతో నడిచే 'సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్' (SAF) ఇంజిన్లను రూపొందించడం, తేలికపాటి కాంపోజిట్ మెటీరియల్స్ వాడటం ద్వారా పర్యావరణానికి కలిగే హానిని తగ్గించడం నేటి ఏరోనాటికల్ ఇంజనీర్ల కర్తవ్యం. అలాగే జలవిద్యుత్ ప్రాజెక్టులైనా, మెట్రో మార్గాలైనా---ఆర్థిక ప్రయోజనాలకు, పర్యావరణ పరిరక్షణకు మధ్య సమతుల్యత పాటించాలి. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం భవిష్యత్ తరాల ప్రాథమిక హక్కులని రాజ్యాంగం మనకు గుర్తుచేస్తుంది.

-ప్రాథమిక విధిగా 'శాస్త్రీయ దృక్పథం' మరియు ఆత్మనిర్భరత

శాస్త్రీయ విచారణను పౌరుల ప్రాథమిక విధిగా రాజ్యాంగంలో చేర్చిన అరుదైన దేశాల్లో భారతదేశం ఒకటి. ఆర్టికల్ 51ఆ(h) ప్రకారం, "శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, విచారణ మరియు సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించుకోవడం" ప్రతి పౌరుడి విధి.

ఇంజనీర్లకు ఈ అధికరణం ఒక ప్రత్యక్ష ఆదేశం వంటిది. శాస్త్రీయ దృక్పథం అంటే కేవలం ప్రయోగశాలల్లో పరిశోధనలు చేయడం మాత్రమే కాదు; సాక్ష్యాధారాలతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం, వృత్తిపరమైన నిజాయితీ కలిగి ఉండటం మరియు భద్రతా ప్రమాణాల్లో రాజీ పడకపోవడం. ముఖ్యంగా ఏరోనాటికల్ మరియు రక్షణ రంగ ఇంజనీర్లు విదేశీ సాంకేతికతపై ఆధారపడటాన్ని తగ్గించి, 'తేజస్' యుద్ధ విమానాలు, స్వదేశీ హెలికాప్టర్లు, ఉపగ్రహ వాహక నౌకల వంటి ఆవిష్కరణలతో దేశ సార్వభౌమత్వాన్ని, భద్రతను బలోపేతం చేస్తున్నారు. నాణ్యత లేని విడిభాగాలను తిరస్కరించడం నుండి కఠినమైన నాణ్యతా పరీక్షలు నిర్వహించడం వరకు---శాస్త్రీయ దృక్పథాన్ని పాటించే ప్రతి ఇంజనీర్ దేశ భద్రతకు వెన్నెముకగా నిలుస్తాడు.

-సమ్మిళిత మరియు సమానత్వ డిజైన్

రాజ్యాంగ పీఠిక పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంతో పాటు హోదా, అవకాశాలలో సమానత్వాన్ని వాగ్దానం చేస్తోంది. ఆచరణాత్మక ఇంజనీరింగ్ భాషలో దీని అర్థం 'సమ్మిళిత డిజైన్' (Inclusive Design).

సామాన్యుడు సైతం విమాన ప్రయాణం చేయాలనే 'ఉడాన్' (ఖణూచీ) వంటి పథకాలు విజయవంతం కావాలంటే, తక్కువ ఖర్చుతో నడిచే ప్రాంతీయ విమానాలను, చిన్న రన్‌వేలపై దిగగల ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఏరోనాటికల్ ఇంజనీర్లు రూపొందించాలి. అలాగే ప్రకృతి వైపరీత్యాల సమయంలో మారుమూల ప్రాంతాలకు ఆహారం, మందులు చేరవేసే డ్రోన్లు మరియు రెస్క్యూ హెలికాప్టర్ల తయారీలో సామాజిక న్యాయం దాగి ఉంది. దివ్యాంగులకు అనుకూలమైన రవాణా వ్యవస్థలు, ప్రాంతీయ భాషల్లో పనిచేసే యాప్‌లు రూపొందించినప్పుడే ఆదేశిక సూత్రాల (Directive Principles of State Policy) ఆశయం నెరవేరుతుంది.

ఈ రాజ్యాంగ దినోత్సవం నాడు, భారత ఇంజనీరింగ్ సమాజం రాజ్యాంగాన్ని కేవలం న్యాయవాదులకు మాత్రమే పరిమితమైన పుస్తకంగా కాకుండా, దేశపు అసలైన 'సోర్స్ కోడ్' (రాశీబతీషవ జశీనవ) గా చూడాలి. ఒక విమానం ఆకాశంలో స్థిరంగా ఎగరాలంటే దాని రెక్కల మధ్య 'లిఫ్ట్', 'డ్రాగ్', 'థ్రస్ట్', 'వెయిట్ ' అనే నాలుగు బలాల సమతుల్యత ఎంత అవసరమో; ఒక దేశం ప్రగతి పథంలో దూసుకెళ్లాలంటే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే నాలుగు రాజ్యాంగ స్తంభాల సమతుల్యత అంతే అవసరం. సాంకేతిక నైపుణ్యాన్ని రాజ్యాంగ విలువలతో మేళవించడం ద్వారా, రేపటి భారతదేశం భూమిపైనే కాదు, ఆకాశంలోనూ అగ్రగామిగా, అత్యంత న్యాయబద్ధమైన దేశంగా నిలిచేలా ఇంజనీర్లు తీర్చిదిద్దగలరు.



ప్రొ.రాంబాబు మోకాటి,
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్.
మరియు NSS ప్రోగ్రామ్ ఆఫీసర్.
Ph: 7799080866

నేరాలపై ఉక్కుపాదం పెండింగ్ కేసులపై ఎస్పీ ప్రత్యేక నజర్

తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026



భువనగిరి జిల్లాలో ఉన్న హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ అధ్యక్షతన నెల వారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనమోదైన నేరాలపై పోలీస్ స్టేషన్ల వారీగా ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా తీవ్రమైన శారీరక దాడు లు, అత్యాచారం మరియు పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ, అట్రాసి టీ కేసులు,ఎన్డీపీఎస్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, దోపిడీ కేసులు,పగలు,రాత్రి సమ యాల్లో జరిగే ఇళ్లలో చోరీలు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు, వర కట్న మరణాల కేసుల పురో గతిని విడివిడిగా పరిశీ లించారు.ప్రతి కేసులో దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, ఆధారాల సేకరణ, సాక్షుల విచారణ, పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం,న్యా యస్థానా ల్లో శిక్షలు పడే విధంగా పటిష్టమైన ఆధారాలతో చార్జిషీ ట్లు దాఖలు చేయడంపై అధికా రులకు పలు సూచనలు చేశారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పరిష్కరిం చేందుకు కార్యాచరణ రూపొం దించాలని ఆదేశించారు. మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా దర్యాప్తు చేపట్టాలని సూచిం చారు.జిల్లాలో నేరాల నియంత్రణకు నిరంతర నిఘా ఏర్పాటు చేయా లని,దొంగతనాలు మరియు దోపి డీల నివారణకు రాత్రి వేళల్లో పె ట్రోలింగ్‌ను మరింత పటిష్టం చే పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ఎంపీ నిధులు - సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 25ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధుల నుంచి మంజూరైన రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ఆరో వార్డులో రోడ్లు గుంతలమయంగా మారి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాట్లాడుతూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపీకి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పులిమామిడి జనార్ధన్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి వేణు,వార్డు సభ్యులు బొజ్జం శివ,ఎర్ర భానుప్రసాద్, బొజ్జం మల్లేష్,తిరుమల యాదయ్య, గుడెపు రాధ, గురంపల్లి శిరీష,కొండని స్వాతి,గ్రామ పెద్దలు బక్కని రవి,కొండని లక్ష్మణ్,శాయినీ కృష్ణారెడ్డి,ఆనంద్ గౌడ్, పులిమామిడి సత్యం,బీజేపీ నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్,కాసాని శ్రీనివాస్ గౌడ్,శాయినీ జైపాల్ రెడ్డి, బలపురం నర్సింహ,కాసాని ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతికుంబానికి జీవిత భీమా పథకం అమలుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం

తెహెల్కా న్యూస్ హైదరాబాద్ యం.విజయకుమార్

గొప్పగా ప్రచారం చేసుకుంటున్న విషయం తెలిసిందే, గతం లో రైతు బీమా పథకం అన్నారు. అది కొన్నాళు ఇచ్చారు. జీవిత భీమా సంస్థ కు ప్రీమియం చెల్లింపులు చేయక అది కాస్తా తుస్సుమంది.ఇప్పుడు రాష్ట్రం లో ఉన్న ప్రతి కుటుంబానికి కుటుంబ జీవిత బీమా అంటూ ఊదర కొడుతున్నారు.ఎన్నికల ముందు ఓటర్లను ఏమార్చడానికి ఇలాంటి ప్రయోగాలు సర్వ సాధారణ మే.నిజంగానే ప్రస్తుత పాలకులకు ప్రజల ను ఆదుకోవాలన్న ఆలోచన ఉంటే ,,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సదర్ పథకాన్ని ఎందుకు అమలుకు ఆలోచన చేయలేదు. ఏడాది,రెండు ఏండ్లు ప్రీమియం కట్టి ,తర్వాత సర్కార్ కుటుంబ బీమా పథకం ప్రీమియం చెల్లింపులు చేయక పోతే రాష్ట్ర ప్రజలకు ఒరిగేముంది. ఇప్పుడు ప్రజలకు కావాల్సింది ఆరోగ్య భరోసా అందుకు ప్రతి కుటుంబానికి ఆరోగ్య కార్డులు, న గ తు రహితంగా ప్రభుత్వ,ప్రైవేట్ ,కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం, పొందేలా, అందేలా చేయాలని కోరుతున్నారు. ఉచిత విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తే ప్రజలు ప్రభుత్వాలను కోరేదేమి ఉండదు. కుటుంబ జీవిత బీమా కుటుంబ పెద్ద జీవితకాలం అందుతుంది అని ఎల్ ఐ సి వాళ్ళు ఇచ్చే బాండ్ లో ప్రత్యేకంగా నమోదు చేసి ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా లాగా దీన్ని చేస్తే ప్రజల్ని వంచించడమే ఔతుంది.



సంవిధాన్ రక్షక్ ర్యాలీని విజయ వంతం చేయాలి

-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026



భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన హక్కు లను కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోం దని,రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పోరా టంలో భాగ స్వాములు కావాలని భువనగిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసీసీ పిలుపు మేరకు రేపు హైదరా బాద్ లోనిర్వహించనున్న సంవిధాన్ రక్షక్ ర్యాలీ నేపథ్యం లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజ కవర్గ కోఆర్డినేటర్ నమ్మిండ్ల శ్రీనివాస్, ఆలేరు నియో జకవర్గ కోఆర్డినేట ర్ కొండేటిమల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం,స్వేచ్ఛ,సా మాజిక న్యాయం వంటి గొప్ప హక్కులను కల్పించి ందని వాటి ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజా స్వామ్య విలువలు,లౌకిక వాద స్ఫూర్తిని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తోందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అ నుసరిస్తున్న విధానాలు రాజ్యాం గ స్ఫూర్తికి,ప్రజాస్వామ్య విలువ లకు విరుద్ధంగా ఉన్నాయని వి మర్శించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగం క ల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమాన అవకాశాలు కాపాడబడినప్పు డే నిజమైన ప్రజాస్వామ్యం పరి ఢవిల్లుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అనేది కేవ లం రాజకీయ పార్టీలకు సంబం ధించిన అంశం కాదని,దేశ భవి ష్యత్తు,ప్రజాస్వామ్య మనుగడ కు సంబంధించిన కీలకమైన బాధ్యత అని అన్నారు. రాజ్యాంగపరిరక్షణ లక్ష్యం గా ఏఐసీసీ చేపట్టిన ఈ ఉద్యమం లో ప్రజలు, మేధావులు,యువ త,ప్రజా స్వామ్యవాదులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికు మార్,గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి,సీనియర్ కాంగ్రెస్ నాయకు లు,పిఎసిఎస్ చైర్మన్లు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,పక్కిర్ కొండల్ రెడ్డి, జీలుగు సతీష్ పవన్, ఆత్మ కమి టీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణరెడ్డి పట్టణ, మండల అధ్యక్షులు, కౌ న్సిలర్లు,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొ న్నారు.

30 గ్రామాల రైతుల పక్షాన ఎమ్మార్వో, పోలీసులకు ఫిర్యాదు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 25ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

కొల్లపడకల్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొల్లపడకల్ గ్రామంలోని శ్రీ సాయి మహాలక్ష్మి రైస్ మిల్లులో వడ్ల తూకాల్లో భారీ తేడాలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైస్ మిల్లు యజమాని పాలాది మోహన్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిల్లులో కొల్లపడకల్ గ్రామానికి చెందిన రైతు ఎలుకటి రఘుపతి వడ్లు తూకం వేయగా సుమారు 80 కిలోల తేడా వచ్చినట్లు రైతులు ఆరోపించారు.ఒక్కో ట్రాక్టర్ వడ్ల తూకంలో 50 నుంచి 80 కిలోల వరకు తేడా వస్తే రైతులకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ సుమారు 100 ట్రాక్టర్ల వరకు వడ్లు తూకం వేస్తున్న నేపథ్యంలో ఈ సీజన్‌లో రైతులు భారీగా నష్టపోయి ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోలిపేట అనంతరెడ్డి, కుమ్మరిల్ల శ్రీనివాస్, బండ బిక్షపతి, కట్టెల రాజశేఖర్, జాల కృష్ణ తదితరులు రైతులతో కలిసి రెవెన్యూ అధికారులకు, ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సీజన్‌లో సదరు రైస్ మిల్లులో వడ్లు విక్రయించిన రైతులందరి వడ్ల చిట్టీలు, బిల్లులను పరిశీలించి, తూకంలో వచ్చిన తేడాలను విచారించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రావాల్సిన బకాయిలు, నష్టపరిహారంపై తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.అలాగే సుమారు 30 గ్రామాలకు చెందిన రైతుల నుంచి వివరాలు సేకరించి, తూకాల్లో అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలితే రైస్ మిల్లు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరినట్లు తెలిపారు.రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ,రైతు రాజ్యం అని చెప్పుకునే పాలనలోఅన్నదాతకు అన్యాయం జరగకూడదని, అధికారుల విచారణపై రైతులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.



తెలంగాణ బి.సి గురుకుల ఎక్సె లన్స్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026



జిల్లా న్యాయసేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనలమేరకు, సంస్థ కార్యదర్శి వి.మాధవి లత భువనగిరి హనుమన్వాడ లోని తెలంగాణ బి.సి గురుకుల ఎక్సె లన్స్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో న్యాయమూర్తి బాలురకు మాదక ద్రవ్య దుర్వినియోగం, సంబంధిత శిక్షల అమ లు బాధితు లకు న్యాయ సేవలు, బాల కార్మిక నిర్మూళన,బాల్య వి వాహ నిర్మూళన,బాలలకు అం దించే న్యాయ సేవలు అంశాలపై అవగాహన కల్పించి,విద్యార్థి చ దువుపట్ల ఆసక్తి పెంచుకొని మం చి ఉత్తీర్ణత సాధిస్తేనే భవిష్యత్తు ఉంటుందని,పోటీ ప్రపంచం లో ఎ. ఐ సాంకేతిక అభివృద్ధి పథం లో ఉన్న నేటి పరిస్థితులలో ఒత్తి డికి గురి కాకుండా అసాంఘీక శక్తుల బారిన పడకుండాచదువు సాగించాలని తెలిపి,విద్యార్థుల చే మత్తు మందుల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించారు. సి.డబ్లు. సి అధ్యక్షులు బి. జయశ్రీ మాట్లాడు తూ.. మాదక ద్రవ్యం సేవించుట లో ఈ మధ్యకాలంలో బాలలు ఈ బారిన పడుతున్న సంఘట నలు తమ సంస్థకు వస్తున్నాయ ని దీని భారిన పడకుండా ఉండా లని తెలిపారు.భువనగిరి సిడిపి ఒ శైలజ,బాల రక్షక భవన్ జిల్లా కోఆర్డినేటర్ అనంతలక్ష్మిలు బాలల హక్కులపై వివరించారు. ఎక్సయిస్ ఇన్స్పెక్టర్ వేణు కు మార్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్య దుర్వినియోగ చట్టాలపై అవగాహన పరిచి,చట్టం కఠినం గా ఉంటుందని ఈ చట్టం క్రింద నేరం చేసినట్లుయి తేతప్పించుకో లేరని,సైబర్ చట్టాలు కూడా కఠి నంగా ఉంటాయని,సామాజిక మాధ్య మాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. డా. ప్రీతి స్వరూప్ మాట్లా డుతూ..పాఠశా లలోని బాలలకు మాదక ద్రవ్య సేవనం, ఆరోగ్యంపై పడే ప్రభావం అంశాలపై తరుచుగా తమ శాఖ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా బాధితులు ఉంటే స్వచ్ఛందంగా తమ సంస్థ కు వచ్చినట్లయితే వైద్య,మానసి క ఆరోగ్య కౌన్సిలింగ్ అందించ నున్నట్లు తెలిపారు.పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ తమ పాఠశాల లోని బాలురకు క్రమశిక్షణతో పాటు, ఉత్తమ విద్య,మధ్యాహ్న భోజనం రాజీ లేకుండా అందిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ డిస్ట్రి క్ట్ కోఆర్డినేటర్ దశరథ, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబజీవితబీమా పథకం నమోదు కేంద్రమును ఆ కస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026

భువనగిరి పురపాలక సంఘం లోని స్థానిక 17వ వార్డు యందు ఇందిరమ్మ కుటుంబజీవితబీమా పథకం నమోదు కేంద్రమును ఆకస్మి కంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ కె చంద్ర ప్రకాష్ రెడ్డి, వార్డు అధికా రులు,ఆర్పీలు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడూరు సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్ ఇంటింటికి ఇందిరమ్మ 5 లక్షల బీమా పథకం



తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026

గూడూరు గ్రామంలో కుటుంబం లో 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబం లో ఒక రికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 5 లక్షల ఇందిరా జీవిత బీమా పథకాన్ని ప్రజలం దరికీ చేరే విధంగా ఇంటింటికి కరపత్రాలను చేరవేసి మహిళా సంఘాల లీడర్ల సహకారంతో ప్రతి కుటుంబంలో ఒకరు బీమా పొందే విధంగా కృషి చేస్తున్న బింగి అలివేలు మంగ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా మండలి సభ్యులు గ్రా మ ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

గడ్డి అన్నారంలో నూతన ఆసుపత్రిని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 25ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

హైదరాబాద్:ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డి అన్నారం డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంబీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు.ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాను చందర్,డాక్టర్ బాలు,వారి సోదరుడు ఇమ్రాన్ అలీ ఆహ్వానం మేరకు ఆయన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజర య్యారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభమైన ఎంబీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేప మహీందర్ రెడ్డి, బర్రె రాజకుమార్, నానవుల జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పల సన్నిధానములో , మైనార్టీ నాయకుడు అన్నదానం!,

-అన్నదానానికి సహకరించిన విద్యాధికారి సలీం షరీఫ్ !

-మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచిన సలీం షరీఫ్!

-హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదాలు!!

కోదాడ, నవంబర్ 25(తెహెల్కా న్యూస్)



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల సీనియర్ న్యాయవాది గాలి శ్రీనివాస నాయుడు స్థలములో గత 13 సంవత్సరాలుగా ,రెండు నెలలపాటు అయ్యప్ప స్వాములకు అన్నదా నాన్ని నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు బుధవారం కోదాడ విద్యాధికారి సలీం షరీఫ్ దాతృత్వంతో వేలాదిమంది అయ్యప్ప స్వాము లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ జర్నలిస్ట్ లు,వీరాంజనేయులు, రాంబాబు, జూలూరు వీరభద్రం, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భారస నాయకులు గౌరిదేవి రాజును పరామర్శించిన- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్,నవంబర్ 25,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని చంపాపేట డివిజన్, కర్మన్‌ఘాట్ పాత గ్రామానికి చెందిన గౌరీదేవి రాజు నిన్న సాయంత్రం కార్యాలయం నుంచి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో నాగోల్ మార్గమధ్యంలో అకస్మాత్తుగా తీవ్రమైన ఛాతినొప్పికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికుల సహకారంతో వెంటనే కామినేని ఆసుపత్రికి తరలించారు. రాజు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు వెంటనే స్పందించి గుండెపోటుగా అనుమానించి అత్యవసర చికిత్స అందించారు. అనంతరం విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు కామినేని ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న రాజు ని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి రాజు కి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునేలా అవసర మైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు .ఇట్టి కార్యక్రమంలో ఉమ మహేశ్వరరావు,డాక్టర్లు పాల్గొన్నారు




బంగారం ధరలు


manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,23,270	10gms
22 kt	₹	1,13,000	10gms
SILVER	₹	1,48,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతోమంది పేదలకు లబ్ధి

-బాధిత కుటుంబానికి ఎల్ .ఓ.సి అందజేత -- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి..

ఎల్.బి.నగర్,నవంబర్ 25,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

చంపాపేట్ డివిజన్ పరిధిలోని పోచమ్మ గడ్డ నందు నివాసం ఉండే బాలకృష్ణ కుమారుడు అభిరామ్(16 సంవత్సరాలు)పుట్టినప్పటి నుంచి వినికిడి సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి వారి చికిత్సకు అవసరమైన వివరాలను ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా దరఖాస్తు చేయించారు. దానికి గాను వినికిడి సమస్య తీవ్రంగా ఉన్నవారికి వినడానికి సహాయపడే ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ పరికరం కోసం ఆరు లక్షల రూపాయలు (6,00,000)ఎల్.ఓ.సీ. మంజూరు కాగా,ఆ చెక్కును బాధిత తండ్రి బాలకృష్ణ కి అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు సహాయం చేసే అవకాశం లభించిందన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుమారుడి ఆరోగ్య సమస్య విషయంలో సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మా కొడుకు చికిత్స కోసం చెక్కు అందించడంలో



ఆయన చూపిన మద్దతు జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా "హైదరాబాద్ వాక్స్ -- నషా ముక్త్ భారత్" పాదయాత్ర

-నాగోల్ డివిజన్ నుంచి భారీగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

- పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించిన బీజేపీ సీనియర్ నాయకులు చింతల సురేందర్ యాదవ్.

నాగోల్,నవంబర్ 25,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హైదరాబాద్ వాక్స్ -- నషా ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా అంబర్‌పేట నుంచి జూబ్లీహిల్స్ వరకు నిర్వహించనున్న భారీ పాదయాత్రకు నాగోల్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ నుంచి బయలుదేరిన పాదయాత్రను బీజేపీ సీనియర్ నాయకులు చింతల సురేందర్ యాదవ్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని నషా ముక్త్ భారత్ నినాదాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా చింతల సురేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతోందని, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడుతూ ఎంతోమంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత దేశానికి వెన్నెముక అని, వారి శక్తి, సామర్థ్యాలు దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని పేర్కొన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన



విధానాన్ని అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, యువతలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.మత్తు పదార్థాల రహిత భారతదేశ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, యువ తను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.ప్రతి ఒక్కరూ నషా ముక్త్ భారత్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ఆరోగ్యవంతమైన యువతతోనే బలమైన భారతదేశం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. నాగోల్ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మరియు యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుకు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నషా ముక్త్ భారత్ -- ఆరోగ్యవంతమైన యువత -- బలమైన భారతదేశం అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఫంగ శ్రీకాంత్, బిజెపి పార్టీ నాయకులు బద్దం బాలకృష్ణ గౌడ్, నూకల పద్మా రెడ్డి, సరస్వతి, గౌరీ,సంతోష్, శివముదిరాజ్ మనోజ్,శివ,తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి ఏఐ పోలీస్ స్టేషన్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ దేశంలోనే మొదటి ఏఐ ఆధారిత పోలీస్ స్టేషన్‌గా మారనుంది... ఫిర్యాదుల నమోదు నుండి ఛార్జ్ షీట్ దాఖలు వరకు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతోనే! తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ మరియు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ లచే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ... జరుగుతున్న సాంకేతిక పనుల పరిశీలన హైదరాబాద్: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ దేశంలోనే మొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పోలీస్ స్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో, తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ మరియు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ లు బుధవారం (25.11.2026) అక్కడ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న సాంకేతిక పనులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఒక పైలట్ ప్రాజెక్టులో భాగంగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోని అన్ని పోలీసింగ్ సేవలను అత్యాధునిక ఏఐ సాంకేతికతతో అనుసంధానించనున్నారు. ఈ సందర్భంగా, ఉన్నతాధికారులు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు. ఏఐ వ్యవస్థ ద్వారా సిబ్బంది వారి సమస్యలను ఎలా స్వీకరిస్తున్నారు మరియు ఎలా పరిష్కరిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం, స్టేషన్‌లోని ప్రతి సిబ్బంది పనితీరును స్వయంగా పర్యవేక్షించి, ఏఐ సాంకేతికత సహాయంతో వారు తమ విధులను ఎలా నిర్వర్తిస్తున్నారో గమనించారు. ఖైరతాబాద్ జోన్ డీసీపీ, ఏసీపీ మురళీ కృష్ణ మరియు ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌లతో కలిసి, స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న ఏఐ సాంకేతిక మౌలిక సదుపాయాలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ఏఐ ఆధారిత పోలీస్ స్టేషన్‌ను త్వరలోనే ఒక పైలట్ ప్రాజెక్టుగా అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అదనపు డీజీపీ (శాంతి భద్రతలు) అకున్ సభర్వాల్, ఐపీఎస్; హైదరాబాద్ అదనపు సీపీ (క్రైమ్స్ & ఎస్ఐటీ) ఎం. శ్రీనివాసులు, ఐపీఎస్; ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్, ఐపీఎస్; ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి, ఐపీఎస్; ఎస్పీ



(టీఎస్‌పార్క్) రూపేష్, ఐపీఎస్; డీసీపీ అరవింద్ బాబు (ఎస్ఎంఐటీ) మరియు ఇతర సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-కౌన్సిలర్ తాహెరా బబ్లు.



తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026

భువనగిరి మున్సిపాలిటీ 8వ వార్డులో ఇందిరమ్మ జీవితబీమా పథకం పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ తాహేరా బబ్లు పాల్గొని ఇంటింటి సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం తీసుకువచ్చిన ఈ బీమా పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాం గ్రెస్ నాయకులు నక్కల ఆదినా రాయణ,కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్,ఆర్పి దాన లక్ష్మి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవంపాల్గొన్న చైర్మ న్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవికుమార్



తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026

కార్తీక పౌర్ణమి సందర్భంగా భువ నగిరి పచ్చలకట్ట సోమేశ్వరాల యంలో ప్రత్యేక పూజలు, కార్తీక దీపోత్సవం ఘనంగా జరిగాయి. భక్తులు స్వస్తిక్, ఓం ఆకారంలో దీపాలను అలంకరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ పాల్గొని దీపాలు వెలిగించి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరాల య కమిటీ సభ్యులు,పట్టణ ప్ర ముఖులు,భక్తులు,మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

స్థానిక నాయకులతో కలిసి టీతా గుతూ సరదాగా ముచ్చటించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 25-11-2026

భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక టీ స్టాల్ వద్ద నాయ కులతో కలిసి కొంత సమయం సరదాగా గడిపారు.ఈ సందర్భం గా వారితో కలిసి టీ తాగుతూ ఆప్యాయంగా ముచ్చటించారు. రోజువారీ కార్యక్రమాలు,రాజకీ యాలకు అతీతంగా సాగిన ఈ కలయికలో నవ్వులు,సరదా సం భాషణలతో ఆహ్లాదకరమైన వా తావరణం నెలకొంది.నాయకులతో ఎంతో స్నేహపూ ర్వకంగా మాట్లాడుతూ ఆత్మీయ తను పంచుకున్నారు. సాధారణంగా టీ స్టాల్ వద్ద జరిగే ఇలాంటి చిన్న చిన్న కలయికలు నాయకుల మధ్య స్నేహభావాన్ని ఆప్యాయతను మరింత బలప రుస్తాయి.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పింఛన్ కోసం సీఎంతో మాట్లాడుతా - కడియం శ్రీహరి



(జనగామ నవంబర్ 25 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

అర్హులైన జర్నలిస్టులకు పింఛన్ పథకం వర్తించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.రఘునాథపల్లి మండలం నీడిగొండలో జర్నలిస్టుల కోసం జర్నలిస్టులు కార్యక్రమంలో భాగంగా తెలుగు ప్రభ జనగామ స్టాఫ్ రిపోర్టర్ సుంకరి బిక్షపతి నేతృత్వంలో జర్నలిస్టులు కడియం శ్రీహరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జర్నలిస్టులకు పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.కలిసిన వారిలో జర్నలిస్టు సంఘాల నాయకులు ఇర్రి మల్లారెడ్డి, సాక్షి బిక్షపతి, పి.వెంకట స్వామి, తిప్పారపు ఉపేందర్, బూస రమేష్ యాదవ్, భాస్కర్, కుంభం రమేష్ యాదవ్, కిరణ్, సిహెచ్ సాగర్, సాయి, సుధాకర్, ఉపేందర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

జీ మీడియా "దక్కన్ ఐకాన్స్" అవార్డు అందుకున్న విరాహత్ అలీ

(హైదరాబాద్ నవంబర్ 25 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



హైదరాబాద్ దక్కన్ పరిధిలో వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు పొందుతున్న 12మంది ప్రముఖులకు జీ జాతీయ మీడియా సంస్థ అందించిన "దక్కన్ ఐకాన్స్-2026" ప్రతిష్టాత్మక పురస్కారాన్ని. దశా బ్దాల తరబడి సామాజిక, మీడియా రంగాల్లో సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఖఖజెజీ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అందుకున్నారు. బుధవారం నాడు బంజారాహిల్స్ లోని రెడిసన్ బ్లూ హోటల్ లో జీ మీడియా సంస్థ నిర్వహించిన సభలో, రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర సాగునీటి మరియు పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల చేతుల మీదుగా విరాహత్ అలీ ఈ పురస్కారాన్ని పొందారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల చైర్మన్ ఫహీం ఖురేషి, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా ఖాన్, జీ సలాం టీవీ ఎడిటర్ తారిఖ్ ఫరీదీ, జీ తెలుగు ఛానెల్ ఎడిటర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

సదరన్ ట్రావెల్స్ "ట్రావెల్ హంగామా సేల్ 2026" ప్రారంభం

హైదరాబాద్ తెహెల్కా న్యూస్:



భారతదేశంలోనే విశ్వసనీయమైన ట్రావెల్ బ్రాండ్ సదరన్ ట్రావెల్స్ తమ అతిపెద్ద "ట్రావెల్ హంగామా సేల్ 2026" ను ప్రారంభించింది. ఈ సేల్ నవంబర్ 25 నుండి ప్రారంభమవుతోంది.2026 సంవత్సరాంతం, 2027 వేసవి సెలవుల ప్రయాణాలపై ఆకర్షణీయమైన ఆఫర్లు అంది స్తోంది. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు 2,500కు పైగా కస్టమైజ్డ్ మరియు గ్రూప్ హాలిడే ప్యాకేజీలు అందు బాటులో ఉన్నాయి. 300 మందికి పైగా ట్రావెల్ ప్రొఫెషనల్స్ ద్వారా ప్లానింగ్, వసతి, గైడెడ్ అనుభవాలు, గ్రూప్ టూర్ మేనేజ్మెంట్ వంటి పూర్తి స్థాయి సేవలను అందిస్తోంది. కేవలం రూ.5,000 టోకెన్ అమౌంట్ చెల్లించి డొమెస్టిక్ టూర్, రూ.10,000 చెల్లించి ఇంటర్నేషనల్ టూర్ బ్లాక్ చేసుకోవచ్చు. ఈ డిస్కౌంట్ ప్రయోజనాన్ని డిసెంబర్ 2027 వరకు పొందవచ్చు. యూరప్, జపాన్, ఆస్ట్రేలియా, వియత్నాం, సింగపూర్, దుబాయ్, శ్రీలంక, అలాస్కా, దక్షిణాఫ్రికా, కెన్యా తదితర గమ్యస్థానాలపై ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి. "ట్రావెల్ నౌ, పే లేటర్" ద్వారా వడ్డీ లేని EMI సదుపాయం కూడా ఉంది. ఇతర వివరాల కోసం http://www.southerntravels.com ను సందర్శించవచ్చు అన్నారు.

వాటర్ సప్లై సెవెరేజ్ బోర్డు మేనేజర్ జాకిర్ కి వినతి పత్రం అందజేసిన బీసీ నాయకులు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 25



మూసాపేట్ సర్కిల్ వాటర్ సప్లై సెవెరేజ్ బోర్డు మేనేజర్ జాకిర్ ని కలిసి మూసాపేట్ డివిజన్ లో జనతా నగర్, ఇంద్రనగర్, అంబేద్కర్ నగర్, జేపీనగర్, తదితర బస్తీ లలో డ్రైనేజీ లీకేజీ, మరియు వాటర్ సప్లయి సమస్య లపై వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ బీసీ వికాస్ సమితి సైబర్ బాద్ అధ్యక్షులు చిలక ప్రకాష్ ముదిరాజ్, ఈ సమస్యలు పారష్కరి ంచాలన, ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు, అధికారిని కలసిన బీసీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగరావు, ఉపాధ్య క్షులు గోకర్ల లక్ష్మి నారాయణ సూర్యనారాయణ, రవీందర్ గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు డోలాక్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు వృద్ధులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ వినతి

తెహెల్కా న్యూస్ జగిత్యాల:

చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధ కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు, 59 ఏళ్లు దాటిన అర్హులైన వృద్ధులకు కొత్త ఆసరా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత వృత్తినే నమ్ముకొని ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న కార్మికులు వయో భారం, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో చేనేత కార్మికులకు జీవనా ధారం కష్టంగా మారుతోందని, వారికి ప్రభుత్వం అండగా నిలిచి నెలవారీ పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 59 ఏళ్లు దాటిన అర్హులైన వృద్ధులు కొత్త ఆసరా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు మంజూరు కాకపోవడంతో పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఎలాంటి జాప్యం లేకుండా పెన్షన్లు మం జూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికులు, నిరుపేద వృద్ధులకు ఆసరా పెన్షన్ ఎంతో కీలకమైన ఆర్థిక భరోసా అని, ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్



కుమార్‌ను ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, జగిత్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్, కోశాధికారి ప్రభాకర్, కార్యదర్శి నరేష్, సందీప్, సిరిపురం నిరంజన్, ఆడువాల శ్రీనివాస్, ఆడెపు సత్యం తదితరులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి ట్రాఫిక్ కాలుష్యాన్ని తగ్గించండి- సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

సైబరాబాద్: నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి మరియు పర్యావరణాన్ని పరిరక్షించడానికి, ప్రజలు సొంత వాహనాలను (ఒక్కరే ప్రయాణించేవి) తగ్గించి, ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా ఉపయోగించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, పిలుపునిచ్చారు. ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ందుకు ఆయన స్వయంగా బుధవారం రసూల్‌పుర మెట్రో స్టేషన్ నుండి రాయదుర్గం మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు.ప్రజల్లో అవ గాహన కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ఈ ప్రయా ణంలో, సీపీతో పాటు అదనపు డీసీపీ (ట్రాఫిక్-1) జి. హనుమంత రావు, అదనపు డీసీపీ (ట్రాఫిక్ అడ్మిన్) జి. నరేందర్ మరియు ఇతర సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, "ఐటీ కారిడార్‌తో సహా సైబరాబాద్ అంతటా, కార్లు లేదా ద్విచక్ర వాహనాల్లో ఒక్కరే ప్రయాణించడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ భారం విపరీతంగా పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ మెట్రో రైళ్లు, ఆర్టీసీ బస్సుల వంటి ప్రజా రవాణా సదుపాయాలను వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలి. దీనివల్ల రోడ్లపై ట్రాఫిక్ తగ్గడమే కాకుండా, వాహనాల వల్ల కలిగే కాలుష్యం కూడా తగ్గుతుంది; తద్వారా నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల సమయం, ఇం ధనం ఆదా అవ్వడమే కాకుండా, ప్రయాణం మరింత



సురక్షితంగా ఉంటుందని ఆయన వివరించారు. ప్రయాణ సమయంలో తోటి ప్రయాణికులతో నేరుగా మాట్లాడిన కమిషనర్, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు మరియు నగరవాసులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడంలో, అలాగే ప్రజా రవాణాను ప్రోత్సహిం చడంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

ప్రజల శుభకార్యాల్లో ఆత్మీయంగా పాలుపంచుకుంటున్న అడువాల జ్యోతి లక్ష్మణ్

-అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయ అనుబంధం, ప్రజల మధ్యే నాయకురాలి ప్రస్థానం

తెహెల్కా న్యూస్ -- జగిత్యాల:

జగిత్యాల నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న పలు వివాహ వేడుకలు, శుభకార్యాలు, గృహప్రవేశ కార్యక్రమాలకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరవుతూ ప్రజలతో ఆత్మీయ సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో పలు వివాహ వేడుకలకు హాజరైన ఆమె నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలి పారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం కలిసి మెలిసి జీవిం చాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అదేవిధంగా జగిత్యాల పట్టణంలోని నవదుర్గ నగర్‌లో ఆరే శరత్ గౌడ్ -- చందన దంపతుల నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై, నూతన గృహంలోకి అడుగుపెట్టిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులు ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు.

-అన్ని వర్గాల ప్రజలతో మమేకం, ఆత్మీయ సంబంధాలకు ప్రాధాన్యత

రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామిగా నిలవడం ద్వారా అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రజలతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని చాటుకుంటున్నారు. ప్రతి ఒక్కరి శుభకార్యాలకు స్వయంగా హాజరవుతూ కుటుంబ సభ్యురాలిగా పలకరించడం ఆమె ప్రత్యే కతగా స్థానికులు పేర్కొంటున్నారు. పదవులు, రాజకీ య కార్యకలాపాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉంటూ వారి కుటుంబ వేడుకల్లో భాగస్వా ములు కావడం సామాజిక సంబంధాలను మరింత



బలోపేతం చేస్తుందని పలువురు అభిప్రాయఎ ుడుతున్నారు. ఇలాంటి ప్రజా సంబంధాలు, క్షేత్రస్థా యిలో ప్రజలతో నిరంతర అనుబంధం కలిగిన నాయకులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలతో మరింత సాన్నిహిత్యం ఏర్పడుతుందని పట్టణ, పరిసర ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది.

ప్రగతి నివేదిక విడుదల చేసిన కడియం శ్రీహరి

(జనగామ, నవంబర్ 25 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

ఎమ్మెల్యేగా 3 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 1472 కోట్ల అభివృద్ధి పనుల ప్రగతి నివేదికను విడుదల చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి . నివేదికలోని ఏ అంశం తప్పని నిరూపించినా దేనికైనా సిద్ధమని సవాల్ చేశారు. మరో 2 ఏళ్లలో నియోజ కవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కాళేశ్వరం, కృష్ణా నీటి వాటాలపై బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. కష్టపడే కార్యకర్తలకు తప్పక అవకాశాలు వస్తాయన్నారు.ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఓట్ల చోరీ నుంచి విరాళాల చోరీ వరకు మోదీ పాలనలో అన్నీ వివాదాలేనని, బీజేపీకి బీఆర్ఎస్ సరెండర్ అయిందని విమర్శించారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, కూడా చైర్మన్ గుండు సుధారాణి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, ఏఐసీసీ పరిశీలకులు కేబీఆర్ నాయుడు, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిల్ల శ్రీను బాబు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, లకావత్ ధన్వంతి, జంగా రాఘవరెడ్డి, మారుజోడు రాంబాబు తదితరులతో



పాటు మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలాలను అమ్మకం పెడితే ఊరుకోం

జనసేన నాయకులు ప్రేమకుమార్ హెచ్చరిక

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 25

ప్రజా అవసరాల నిమిత్తం కేటాయించిన భూములను ప్రభుత్వం వేలం వేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని, ప్రజల తరపున భూముల అమ్మకాన్ని అడ్డుకుం టామని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఒక వైపు హైడ్రా ద్వారా భూ కబ్జాదారుల నుండి భూములను కాపాడడం హర్షనీయం , కానీ మరోవైపు పేద, మధ్యతరగతి ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించిన హౌసింగ్ బోర్డు స్థలాలను మరియు కూకట్‌పల్లిలోని ట్రక్ పార్క్‌ను ప్రభుత్వం వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం దారుణం అని అన్నారు. కూకట్ పల్లిలో నియోజకవర్గంలో ప్రభుత్వ హాస్పటిల్ లేక ప్రజలు,ఆట స్థలాల లేక యువత ఇబ్బందులు పడుతున్నారని ఉన్న స్థలాన్ని పెయిడ్ గ్రౌండ్స్ గా ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చారని అన్నారు నియోజకవర్గం లోని భూములను ప్రజా సౌకర్యదం ఉపయో గించాలని, భూముల వేలం విషయం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ప్రభుత్వ అధికా రుల తీరును మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమా నికి, భూముల పరిరక్షణకు భంగం కలిగించే నిర్ణయా లను ఉపసంహ రించుకోవాలని లేని పక్షంలో జనసేన పార్టీ తరుపున రాజకీయ పార్టీలకు అతీ తంగా ప్రజలందరినీ ఏకం చేసి వేలం ప్రక్రియను అడ్డుకోక తప్పదని హెచ్చరించారు.

బిజినెస్

ఐఫోన్ 16 ప్లస్‌పై బంపర్ ఆఫర్.. రూ. 76,000 లోపే సొంతం చేసుకునే ఛాన్స్!



యాపిల్ ఐఫోన్ ప్రియులకు శుభవార్త. గత ఏడాది మార్కెట్లోకి వచ్చిన ఐఫోన్ 16 ప్లస్ మోడల్ ధర గణనీయంగా తగ్గింది. వివిధ ఆఫర్లను కలుపుకొని ఈ ఫోన్‌ను ప్రస్తుతం రూ. 76,000 లోపే కొనుగోలు చేసే అద్భుతమైన అవకాశం అందుబాటులోకి వచ్చింది. పెద్ద స్క్రీన్, శక్తిమంతమైన ఫీచర్లతో కూడిన యాపిల్ ఫోన్‌ను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది ఒక గొప్ప డీల్ అని టెక్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఐఫోన్ 16 ప్లస్ అసలు రిటైల్ ధర రూ. 89,900 కాగా, ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో రూ. 79,990కే అందుబాటులో ఉంది. అంటే, నేరుగా రూ. 9,910 తగ్గింపు లభిస్తోంది. దీనికి అదనంగా, ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ. 3,995 వరకు క్యాష్‌బ్యాక్ కూడా పొందవచ్చు. ఈ రెండు ఆఫర్లను కలిపితే, ఈ ఫోన్ ప్రభావవంతమైన ధర రూ. 75,905కు దిగివస్తుంది.కొత్త మోడల్స్ మార్కెట్లోకి వచ్చిన నేపథ్యంలో, ఇది పాత జనరేషన్ ఫోన్ అయినప్పటికీ దీనికి ఇంకా మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా తక్కువ బడ్జెట్‌లో యాపిల్ ఎకోసిస్టమ్‌లోకి అడుగుపెట్టాలనుకునే వారికి, పెద్ద డిస్‌ప్లే, రోజంతా నిలిచే బ్యాటరీ బ్యాకప్ కోరుకునే వారికి ఈ ధర ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఫీచర్ల విషయానికొస్తే, ఐఫోన్ 16 ప్లస్ 6.7-అంగుళాల భారీ ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది డైనమిక్ ఐలాండ్ ఫీచర్‌తో వస్తుంది. యాపిల్ ఏ18 చిప్‌సెట్‌తో పనిచేసే ఈ ఫోన్ అత్యంత వేగవంతమైన పనితీరును అందిస్తుంది. ఫోన్ వెనుకవైపు 48-మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 12-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి.

తొలిసారి ఏటీఎం విత్‌డ్రాలను మించిన క్రెడిట్ కార్డు ఖర్చు



భారతదేశ చెల్లింపుల చరిత్రలో ఒక కీలక మైలురాయి నమోదైంది. దేశంలో తొలిసారిగా ఏటీఎం నగదు ఉపసంహరణల కంటే క్రెడిట్ కార్డుల ద్వారా చేసిన వ్యయమే అధికంగా నమోదైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఏడాది అక్టోబర్‌లో ఈ చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది.అక్టోబర్ నెలలో క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన వ్యయం రికార్డు స్థాయిలో రూ.2.45 లక్షల కోట్లకు చేరుకుంది. అదే సమయంలో, ఏటీఎంల నుంచి ప్రజలు విత్‌డ్రా చేసుకున్న నగదు మొత్తం రూ.2.3 లక్షల కోట్లుగా నమోదైంది. ఏడేళ్ల క్రితం, అంటే 2019 నవంబర్‌లో, క్రెడిట్ కార్డు ఖర్చులతో పోలిస్తే ఏటీఎం విత్‌డ్రాలు దాదాపు ఐదు రెట్లు అధికంగా ఉండేవి. అప్పటి నుంచి ఈ వ్యత్యాసం క్రమంగా తగ్గుతూ వచ్చి, ప్రస్తుతం క్రెడిట్ కార్డుల వినియోగం ఆధిపత్యం చెలాయించింది.గతేడాదితో పోలిస్తే క్రెడిట్ కార్డు లావాదేవీల సంఖ్య 31.8 శాతం పెరగ్గా, ఖర్చు విలువలో 14.4 శాతం వృద్ధి నమోదైంది. మరోవైపు, ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణల విలువ 7.5 శాతం, లావాదేవీల సంఖ్య 9.8 శాతం మేర క్షీణించాయి. పండుగల సీజన్ కావడంతో క్రెడిట్ కార్డుల వాడకం పెరిగినట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. ముఖ్యంగా, క్రెడిట్ కార్డుల మొత్తం వ్యయంలో దాదాపు 63 శాతం ఆన్‌లైన్ లావాదేవీల ద్వారానే జరగడం గమనార్హం. ఈ పరిణామం దేశంలో ప్రజల చెల్లింపుల అలవాట్లు డిజిటల్, కార్డుల వైపు వేగంగా మారుతున్నాయనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది. యూపీఐ లావాదేవీలు భారీగా పెరిగినప్పటికీ, క్రెడిట్ కార్డుల వాడకం కూడా గణనీయంగా వృద్ధి చెందడం నగదు రహిత ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులను సూచిస్తోంది.

ప్రపంచ మార్కెట్లలో 'మేడ్ ఇన్ ఇండియా' సత్తా.. అమెజాన్ ద్వారా భారీ ఎగుమతులు



ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్, తన గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్ ద్వారా భారత్ నుంచి ఎగుమతులలో కీలక మైలురాయిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌తో ఈ ప్రోగ్రామ్ ద్వారా భారత్ నుంచి జరిగిన మొత్తం ఈ-కామర్స్ ఎగుమతుల విలువ 27 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 2.49 లక్షల కోట్లు) చేరుకుందని కంపెనీ నేడు ప్రకటించింది. 2015లో ప్రారంభమైన అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ కార్యక్రమం, భారతీయ వ్యాపారులకు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించేందుకు ఒక వేదికగా నిలుస్తోంది. గత 11 ఏళ్లలో 2.4 లక్షల మందికి పైగా భారతీయ ఎగుమతిదారులు ఈ కార్యక్రమంలో చేరారు. వీరంతా కలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు 100 కోట్లకు పైగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించారు. గతేడాదితో పోలిస్తే ఈ ప్లాట్‌ఫామ్‌పై ఎగుమతిదారుల సంఖ్య 20 శాతం పెరిగింది. దేశంలోని 28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 200కు పైగా నగరాలు, పట్టణాల నుంచి విక్రయదారులు తమ ఉత్పత్తులను అమెరికా, యూకే, జర్మనీ, యూఏఈ, కెనడా, ఫ్రాన్స్, స్పెయిన్ సహా 18 దేశాల అంతర్జాతీయ అమెజాన్ స్టోర్ల ద్వారా విక్రయిస్తున్నారు.ఈ మైలురాయిపై అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ఇండియా హెడ్ శ్రీనిధి కల్వపూడి మాట్లాడుతూ.. "వినియోగ వస్తువుల ఎగుమతులలో భారత్ గ్లోబల్ పవర్‌హౌస్‌గా మారే సామర్థ్యం ఉంది. ఈ-కామర్స్ ఆ లక్ష్యాన్ని నిజం చేయడంలో సహాయపడుతోంది. 2030 నాటికి 80 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 7.38 లక్షల కోట్లు) ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మేం కృషి చేస్తున్నాం. భారత ప్రభుత్వ 'బ్రాండ్ ఇండియా' విజన్‌కు మద్దతుగా ఏఐ ఆధారిత ఆవిష్కరణలు, భాగస్వామ్యాల ద్వారా గ్లోబల్ సెల్లింగ్‌ను మరింత సులభతరం చేస్తాం" అని వివరించారు.

స్పోర్ట్స్

"ఆట హాస్యాస్పదంగా మారింది".. వైభవ్ రికార్డుపై మంజ్రేకర్ సంచలన వ్యాఖ్యలు



యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ యూఏఈపై 53 బంతుల్లోనే 204 పరుగులు బాది సృష్టించిన విధ్వంసంపై భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ అసాధారణ ప్రతిభను ప్రశంసిస్తూనే, ప్రస్తుత పరిమిత ఓవర్ల క్రికెట్ (వైట్ బాల్ క్రికెట్) ఎంత హాస్యాస్పదమైన స్థితికి చేరుకుందో చెప్పడానికి ఈ ఇన్నింగ్స్ నిదర్శనమని అభిప్రాయపడ్డాడు. ఆట పూర్తిగా బ్యాటర్ల వైపే మొగ్గుచూపుతోందని ఆందోళన వ్యక్తం చేశాడు. దోహా వేదికగా జరిగిన ఏసీసీ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో భాగంగా భారత్-ఎ తరఫున ఆడిన వైభవ్, 7 ఫోర్లు, 28 సిక్సర్లతో 384.90 స్ట్రైక్ రేట్‌తో ఈ ఘనత సాధించాడు. 28 బంతుల్లోనే సెంచరీ, 52 బంతుల్లో డబుల్ సెంచరీ చేసి లిస్ట్-ఎ చరిత్రలోనే సరికొత్త రికార్డులను నెలకొల్పిన విషయం తెలిసిందే ఈ ఇన్నింగ్స్‌పై సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన మంజ్రేకర్, "వైభవ్‌లో ఏదో ప్రత్యేకత ఉంది. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ అతడు ఆడిన ఈ ఇన్నింగ్స్ వైట్ బాల్ క్రికెట్ ఎంతటి హాస్యాస్పద దశకు చేరిందో మరోసారి గుర్తుచేసింది. అభిమానులు కోరుకునేది ఇదే అనుకోవడం పెద్ద భ్రమ. క్రికెట్ అనేది బ్యాట్, బంతి రెండింటికీ సమానమైన ఆట.. కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే కాదు" అని పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బౌలర్లకు ఎలాంటి రక్షణ లేకుండా పోతోందన్న చర్చకు మంజ్రేకర్ వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి.

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా దూకుడు.. పంత్, గిల్, జైస్వాల్ హవా.. టాప్-10లో మనోళ్ల జోరు

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారత బౌలింగ్ సంచలనం జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా, ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి బౌలర్ల జాబితాలో సంయుక్తంగా రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇంగ్లాండ్ పేసర్ ఓలీ రాబిన్సన్‌తో కలిసి బుమ్రా రెండో స్థానంలో నిలవగా, అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ కంటే కేవలం 25 రేటింగ్ పాయింట్లు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. మరోవైపు బ్యాటర్ల విభాగంలోనూ భారత ఆటగాళ్లు సత్తా చాటారు. న్యూజిలాండ్‌పై తొలి టెస్టులో 128 పరుగులతో మెరిసిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ ఆరో స్థానానికి చేరుకుని భారత్ తరఫున అత్యుత్తమ ర్యాంకర్‌గా నిలిచాడు. అదే మ్యాచ్‌లో 98 పరుగులు చేసిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఏడో స్థానాన్ని, 85 పరుగులు సాధించిన యశస్వి జైస్వాల్ తొమ్మిదో స్థానాన్ని నిలబెట్టుకుని టాప్-10లో కొనసాగుతున్నారు. దీంతో టాప్-10 టెస్ట్ బ్యాటర్ల జాబితాలో ముగ్గురు భారత ఆటగాళ్లు స్థానం దక్కించుకున్నారు. మిగతా భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 25వ స్థానానికి చేరుకున్నాడు. తొలి టెస్టులో 80 పరుగులు చేసిన దేవదత్ పడిక్కల్ ఏకంగా 15 స్థానాలు ఎగబాకి 39వ ర్యాంకును సొంతం చేసుకున్నాడు. ఇతర జట్ల విషయానికి వస్తే.. దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా మూడో స్థానానికి చేరాడు. ఎనిమిది వికెట్లతో అదరగొట్టిన పేసర్ కగిసో రబాడ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకును దక్కించుకున్నాడు.

మళ్లీ ఐపీఎల్‌లోకి ఇంగ్లండ్ ఆల్‌రౌండర్... కనీస ధర రూ. 2 కోట్లు



ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. డిసెంబర్ 16న గోవాలో జరగనున్న ఐపీఎల్ 2027 మినీ వేలం కోసం తన పేరును నమోదు చేసుకున్నాడు. గరిష్ఠ బేస్ ప్రైస్ అయిన రూ. 2 కోట్ల కేటగిరీలో ఉన్నాడు.ఫ్రాంచైజీలతో పంచుకున్న ఆటగాళ్ల జాబితా ప్రకారం, మొత్తం 30 మంది ఆటగాళ్లు రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ కేటగిరీలో ఉన్నారు. ఈ జాబితాలో ఉన్న భారత ఆటగాళ్లు కేవలం ఇద్దరే కావడం గమనార్హం. వారు దీపక్ చాహర్, అవేశ్ ఖాన్. ఈసారి వేలం కోసం దాదాపు 1,220 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. నిజానికి, స్టోక్స్ 2025 మెగా వేలానికి దూరంగా ఉన్నాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, మెగా వేలంలో పాల్గొనని ఆటగాళ్లు తర్వాతి మినీ వేలంలోకి రావడానికి వీల్లేదు. అయితే, స్టోక్స్‌కు బీసీసీఐ ప్రత్యేక అనుమతి ఇచ్చినట్లు సమాచారం. తన అంతర్జాతీయ కెరీర్‌కు ప్రాధాన్యం ఇచ్చేందుకే గతంలో అతడు వేలానికి దూరమయ్యాడు.బెన్ స్టోక్స్ గతంలో మూడు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు. 2017లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ అతడిని రూ. 14.5 కోట్లకు కొనుగోలు చేయగా, 2023లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) రూ. 16.25 కోట్లకు దక్కించుకుంది. అయితే, గాయం కారణంగా సీఎస్‌కే తరఫున కేవలం రెండు మ్యాచ్‌లే ఆడాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 45 మ్యాచ్‌లు ఆడి 935 పరుగులు చేసి, 28 వికెట్లు పడగొట్టాడు. రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ జాబితాలో డేవిడ్ వార్నర్, ట్రెంట్ బౌల్ట్, జానీ బెయిర్‌స్టో వంటి ఇతర ప్రముఖ ఆటగాళ్లు కూడా ఉన్నారు.

నయనతార అనుకుంటే పొరపాటే

నెట్టింట వైరల్ అవుతున్న ఈమె ఎవరో తెలుసా?

లేడీ సూపర్ స్టార్ నయనతార పేరు సోషల్ మీడియాలో మరోసారి ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈసారి ఆమె నటించిన సినిమా వల్ల కాదు, అచ్చం ఆమెలాగే ఉన్న మరో మహిళ వీడియోలు, ఫొటోలు ఇంటర్నెట్‌లో చక్కర్లు కొట్టడమే ఇందుకు కారణం. తొలి చూపులోనే ఎవరైనా నయనతారేమో? అని భ్రమపడేంతలా ఆ పోలికలు ఉండటంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఇంతకీ ఎవరామె? ఎక్కడి నుంచి వచ్చారు? అనే వివరాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ఇటీవల ఓ షాపింగ్ మాల్‌లో పిల్లలు ఆడుకోవడాన్ని చూస్తూ చిరునవ్వు చిందిస్తున్న ఒక మహిళ వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో వైరల్ అయింది. ఆమె కళ్లు, ముఖ కవళికలు, జుట్టు కట్టుకున్న విధానం అన్నీ నయనతారను గుర్తుకు తెస్తుండటంతో, చాలామంది ఇది నయన్ పాత వీడియో ఏమోనని భ్రమపడ్డారు. ఈ వీడియో క్షణాల్లో లక్షల వ్యూస్ సంపాదించడంతో అందులో ఉన్న మహిళ ఎవరా అని నెటిజన్లు ఆరా తీయడం మొదలుపెట్టారు. ఎవరీమె? ఈ వైరల్ వీడియోలో ఉన్న మహిళ పేరు దీప్తి కల్యాణి. కేరళకు చెందిన ఈమె ఒక ప్రముఖ ట్రాన్స్‌జెండర్ మోడల్, మేకప్ ఆర్టిస్ట్, నటి కూడా. ఇప్పటికే మలయాళ ఫ్యాషన్ ప్రపంచంలో, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే షాపింగ్ మాల్ వీడియో వైరల్ అయిన తర్వాత ఆమె పేరు దక్షిణాది రాష్ట్రాల్లో మార్మోగిపోతోంది. చాలామంది ఆమెను 'జూనియర్ నయనతార', 'నయన్ ట్విన్' అంటూ పిలుస్తున్నారు. ఈ అనూహ్య క్రేజ్‌పై దీప్తి కల్యాణి స్వయంగా స్పందించారు. తాను ఎప్పుడూ నయనతారలా ఉన్నానని చెప్పుకోలేదని, కేవలం తన పని తాను చేసుకుంటూ వెళుతున్నానని స్పష్టం చేశారు. అయితే, దక్షిణాదిలో అంత పెద్ద స్టార్ హీరోయిన్‌తో తనను పోల్చడం చాలా సంతోషంగా, గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారంపై అసహనం అయితే, ఈ వైరల్ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు తప్పుగా వాడుకుంటున్నారు. కేవలం లైకులు, వ్యూస్ కోసం దీప్తి కల్యాణి వీడియోలను షేర్ చేస్తూ, 'నయనతార ఎలా మారిపోయిందో చూడండి' వంటి తప్పుదారి పట్టించే క్యాప్షన్లు పెడుతున్నారు. దీనివల్ల ఆమె నిజంగానే నయనతార అని నమ్మి చాలామంది మోసపోతున్నారు. ఇలాంటి ప్రచారాలపై దీప్తి అసహనం వ్యక్తం చేశారు. ఏదేమైనా, నయనతారను పోలిన రూపంతో దీప్తి కల్యాణి ఇప్పుడు అనూహ్యంగా వెలుగులోకి వచ్చి, ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారారు.



మిస్ యూనివర్స్ 2026: గర్వంగా ఉంది..
కజియా లిజ్ మేజోపై సుస్మితా సేన్ ప్రశంసల జల్లు

75వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించిన మిస్ యూనివర్స్ ఇండియా 2026 కజియా లిజ్ మేజోపై బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ ప్రశంసల వర్షం కురిపించారు. అంతర్జాతీయ వేదికపై కజియా ప్రదర్శన ఎంతో గర్వకారణంగా ఉందని ఆమె పేర్కొన్నారు.ఫ్యూర్టో రికోలోని శాన్ జువాన్ నగరంలో గల జోస్ మిగ్యుల్ అగ్రెలట్ కొలీసియంలో 75వ మిస్ యూనివర్స్ గ్రాండ్ ఫినాలే ఘనంగా జరిగింది. ఈ పోటీల్లో కేరళకు చెందిన 19 ఏళ్ల లా విద్యార్థిని కజియా లిజ్ మేజో భారత్ తరఫున బరిలోకి దిగారు. మొత్తం 116 దేశాల సుందరీమణులు పాల్గొన్న ఈ పోటీల్లో ఆమె టాప్ 30 సెమీఫైనలిస్టులలో ఒకరిగా నిలిచారు. అయితే, తదుపరి రౌండైన టాప్ 12లోకి ఆమె ప్రవేశించలేకపోయారు. కేరళ నుంచి మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని గెలుచుకున్న తొలి యువతిగా కజియా రికార్డు సృష్టించారు.ఈ పోటీల అనంతరం సుస్మితా సేన్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో కజియా ఫొటోను షేర్ చేస్తూ భావోద్వేగ సందేశాన్ని రాసుకొచ్చారు. "నువ్వు కేవలం పాల్గొనడమే కాదు, ప్రతి క్షణాన్ని నీ సొంతం చేసుకున్నావు. ఎంతో హుందాతనం, తెలివి తేటలు, ధైర్యంతో కూడిన హృదయంతో పోటీపడ్డావు. నువ్వు అందరి మనసులను గెలుచుకున్నావు. భారతదేశానికి ఇంతటి అద్భుతమైన ప్రాతినిధ్యం వహించినందుకు నిన్ను చూసి ఎంతో గర్వపడుతున్నాను. ఇలాగే మెరుస్తూ ఉండు, నువ్వు దీని కోసమే పుట్టావు" అని సుస్మిత కొనియాడారు.1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని సుస్మితా సేన్ కైవసం చేసుకున్నారు. కాగా, ఈ 75వ మిస్ యూనివర్స్ టైటిల్‌ను ప్యూర్టోరికోకు చెందిన జెన్నిఫర్ బారెటో గెలుచుకున్నారు.



'మిస్ యూనివర్స్' విజేతగా ప్యూర్టోరికో సుందరి
జెన్నిఫర్ బారెటో.. తల్లిగా కిరీటం గెలుచుకుని చరిత్ర

ప్రపంచ ప్రఖ్యాత అందాల పోటీ 'మిస్ యూనివర్స్ 2026' విజేతగా ప్యూర్టోరికో భామ జెన్నిఫర్ బారెటో నిలిచారు. ప్యూర్టోరికోలోని శాన్ జువాన్ నగరంలో గల హోసే మిగ్యుల్ అగ్రెలోట్ కొలీజియంలో జరిగిన 75వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలేలో ఆమెను విశ్వసుందరి కిరీటం వరించింది. గత విజేత, మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ ఆమెకు కిరీటాన్ని అలంకరించారు. ఈ పోటీల్లో డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన మెలిస్సా న్యూనెజ్ ఫస్ట్ రన్నరప్‌గా, వెనిజులాకు చెందిన క్లారా గోట్జ్ సెకండ్ రన్నరప్‌గా నిలిచారు.27 ఏళ్ల జెన్నిఫర్ బారెటో వృత్తిరీత్యా సైకాలజిస్ట్, సోషల్ వర్కర్. గతంలో యూఎస్ ఆర్మీతో కలిసి కూడా పనిచేశారు. మిస్ యూనివర్స్ సంస్థ నిబంధనలను సవరించిన తర్వాత, ఒక బిడ్డకు తల్లిగా ఉండి ఈ కిరీటాన్ని గెలుచుకున్న మొట్టమొదటి మహిళగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. అంతేకాకుండా, ప్యూర్టోరికో నుంచి ఈ టైటిల్ సాధించిన ఆరో మహిళగా ఆమె రికార్డుకెక్కారు. 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈసారి విజేతకు 3,150 వజ్రాలు, వైట్ గోల్డ్‌తో రూపొందించిన ప్రత్యేక కిరీటాన్ని అందించారు. ఈ మహా వేదికపై మొత్తం 116 దేశాల సుందరీమణులు పోటీపడ్డారు.మరోవైపు, భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన కేరళకు చెందిన 19 ఏళ్ల కజియా లిజ్ మెజో టాప్ 12లోకి ప్రవేశించలేకపోయారు. ఈవెనింగ్ గౌన్ రౌండ్‌కు ముందే ఆమె పోటీ నుంచి నిష్క్రమించడంతో భారత అభిమానులకు నిరాశ ఎదురైంది. బెంగళూరులో లా చదువుతున్న కజియా, కేరళ నుంచి మిస్ యూనివర్స్ ఇండియా కిరీటం దక్కించుకున్న తొలి యువతిగా రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. మిస్ యూనివర్స్ టైటిల్ గెలుచుకున్న జెన్నిఫర్ బారెటో త్వరలోనే పలు అంతర్జాతీయ సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.



రాజమౌళి 'వారణాసి' విడుదల వాయిదా పడనుందా?

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ముందుగా ప్రకటించిన 2027 ఏప్రిల్ 7వ తేదీ నాటికి ప్రేక్షకుల ముందుకు రావడం కష్టమేనని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. భారీ వీఎఫ్ఎక్స్ (విజువల్ ఎఫెక్ట్స్), గ్రాఫిక్స్ పనుల కోసం దర్శకుడు రాజమౌళికి మరింత సమయం అవసరమని తెలుస్తోంది. కేవలం విడుదల తేదీని అందుకోవడం కోసం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడటానికి జక్కన్న సిద్ధంగా లేరని సమాచారం. వీఎఫ్ఎక్స్ ఫైనల్ ఔట్‌పుట్ చూసిన తర్వాతే రిలీజ్ తేదీపై తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు టాక్. అయితే ఈ వాయిదా వార్తలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం అధికారికంగా 2027 ఏప్రిల్ 7వ తేదీనే రిలీజ్ డేట్ గా కొనసాగుతోంది. ఇటీవల నవంబర్ 15న ఎక్స్ వేదికగా చిత్ర యూనిట్ స్పందిస్తూ.. షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం సీజీ వర్క్, రీ-రికార్డింగ్ నడుస్తున్నాయని, త్వరలోనే డబ్బింగ్ పనులు మొదలవుతాయని వెల్లడించింది. మైథాలజీ, టైమ్ ట్రావెల్, యాక్షన్ అంశాలతో ముడిపడిన అడ్వెంచర్ డ్రామాగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఇందులో మహేశ్ బాబు 'రుద్ర'గా, ప్రియాంక చోప్రా 'మందాకిని'గా, పృథ్వీరాజ్ 'కుంభ'గా కనిపించనున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తుండగా, కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరించిన తొలి నాన్-ఇంగ్లీష్ చిత్రంగా నిలుస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై అభిమానులు స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com